జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం | 19 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 7

## మంత్రి ఉత్తమ్‌ని కలిసిన వక్స్ బోర్డ్ చైర్మన్ అజమతుల్లా హుస్సేన్



పాలక వీడు, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా శనివారం రోజు చైర్మన్ అజమతుల్లా హుస్సేని రాష్ట్ర మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించడం జరిగినది. చైర్మన్ వెంట పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్‌వి సుబ్బారావు తదితరులు పాల్గొనడం జరిగినది.



# పేద ప్రజల కోసం కళ్యాణ మండపాలు ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యేకు వినతి

మిర్యాలగూడ,ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ నియోజకవర్గంలోని పేద ప్రజల వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణ మండపాలను ఏర్పాటు చేయాలని, బీసీ భవన్‌ను ప్రారంభించాలని తెలంగాణ యువజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాల గూడ నియోజకవర్గంలో చాలామంది పేద ప్రజలు ఉన్నారని,పేద ప్రజల పిల్లలకు పెళ్లి చేయాలి అంటే కళ్యాణ మండపాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వివాహాలు చేయాలంటే అద్దె రూపంలో వేలాది రూపాయలు చెల్లించాల్సి వస్తుందని, దానికి తోడు ఆయా ఫంక్షన్ హాల్ లకు అనుబంధంగా వీడియో గ్రాఫర్లు, వంటవారు, డెకరేషన్ వాళ్ళు వుంటున్నారని,వారు అడిగినంత ఫీజులు చెల్లించి వారిని వినియోగించుకోవాలని డిమాండ్ చేస్తున్నారని దీని వలన ఖర్చు లక్షల్లోకి వెళ్లిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పేద ప్రజల పిల్లల కోసం ప్రభుత్వం చొరవ తీసుకుని పేదవారికి అనుకూలమైన కళ్యాణ మండపాలు ఏర్పాటు చేయాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే భవనం వెనుక భాగంలో నిరుపయోగంగా ఉన్న రేకుల షెడ్డులో, పాత వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వ నిధులతోటి కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని,అదేవిధంగా పాత వద్ల మార్కెట్ లో కూడా కళ్యాణ మండపాన్ని నిర్మించాలన్నారు. బీసీ రుణాలను ప్రతి పేద కుటుంబానికి అందే విధంగా చూడాలని,బీసీ సబ్సిడీ రుణాలను చిరు వ్యాపారులకు అందేవిధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకున్న జ్యోతిరావు పూలే బీసీ భవనానికి సిబ్బందిని ఏర్పాటు చేసి, వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు లతో మాట్లాడి త్వరలోనే బీసీ భవన్ ను ప్రారంభిస్తామని, పేద ప్రజలకు కళ్యాణ మండపాలను ఏర్పాటు చేస్తానని, చిరు వ్యాపారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేకు నోట్ బుక్స్, పెన్నులను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేగొండి మురళి యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్,బీసీ సంఘం నాయకురాలు బంటు కవిత, బాసిద్,తయ్యబ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన మన్నె భీమారెడ్డికి వైద్యం కోసం 2.75 లక్షల ఎల్ఓసిని ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె నర్సింహారెడ్డి, ముద్దంగుల నరసింహ, అంతటి ధనరాజ్ గౌడ్, ఏనుగు జంగారెడ్డి, దోనూరు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామవత్ అశోక్ మృతి బాధాకరం

**దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్**



కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): కొండమల్లేపల్లి మండలంలోని జానీ గాని నాయక్ తండాకు చెందిన రామావత్ అశోక్ (21) నిన్న రాత్రి 10గంటలకు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జానీ గాని తండలో ..మిగతా 2లో

## గురుకుల పాఠశాల మరో విద్యార్థిని ఆత్మహత్య

**వరుస ఘటనలతో ఆందోళనలో విద్యార్థులు**



మోతె ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): సూర్యాపేట మండలం ఇమాంపేట వద్ద గల ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల లో మరో విద్యార్థిని శనివారం ఆత్మహత్య చేసుకోవడం సంచలనం కలిగించింది. ఇటీవలనే అదే గురుకుల కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బైపిసి చదువుతున్న విద్యార్థిని డి వైష్ణవి కళాశాలలో ఫేర్వెల్ పార్టీ జరిగిన సాయంత్రమే ఉరివేసుకొని మరణించింది ఈ విషయమై మృతురాలి బంధువులు విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాలు రాస్తారోకో ధర్నాలు చేయడంతో దిగివచ్చిన ప్రభుత్వ అధికారులు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శుక్రవారం సస్పెండ్ చేశారు. ఆ సంఘటన మరువకముందే తాజాగా అదే గురుకుల పాఠశాలలో పదవ తరగతి ..మిగతా 2లో



# రామవత్ అశోక్ మృతి బాధాకరం

**మొదటి పేజీ తరువాయి...**

వారి స్వగృహానికి వెళ్లి రామావత్ అశోక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ నాయకుల సిరాజ్ ఖాన్, జాలే నరసింహ రెడ్డి, వేమాన్ రెడ్డి, ఆలంపల్లి నరసింహ, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పార్వతి చందు నాయక్, కిన్నెర హరికృష్ణ, మహా లక్షయ్య, రమేష్, వేణు, మహేష్ తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాల మరో విద్యార్థిని ఆత్మహత్య

**మొదటి పేజీ తరువాయి...**

చదువుతున్న సూర్యాపేట జిల్లా మోతే మండలం బురకచర్ల గ్రామ పరిధి కి  చెందిన ఇరుగు ఆనంద్ జ్యోతిల కుమార్తె ఇరుగు అస్మిత ( 15)  శనివారం ఉరివేసుకొని మరణించింది. ఈ నెల 10న ఇంటర్ విద్యార్థిని వైష్ణవి మృతి చెందడంతో విద్యార్థులు భయపడకుండా ఉంటానికి పాఠశాల కళాశాలకు నాలుగు రోజులు (హోం సిక్ ) సెలవులు ప్రకటించారు. దీంతో అస్మిత సెలవులలో హైదరాబాద్ కు వెళ్ళింది. శనివారంతో సెలవులు అయిపోతునందున పాఠశాలకు వెళ్దామని చెప్పిన అస్మిత తల్లి తన పనులకు వెళ్లి తిరిగి వచ్చేసరికి అస్మిత ఇంట్లోనే ఫ్యాన్ కు సున్నితో ఉరివేసుకుంది. పాఠశాలకు వెళ్లాల్సిన రోజే అస్మిత ఉరివేసుకోవడం మిస్టరీగా మారింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి ఉత్తమ్‌ను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిమల్ల సురేష్ ఆదివారం హైదరాబాద్ లోని ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లు,తాగునీరు సాగునీరు,లిఫ్టులు, సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలు లతోపాటు మండలంలో ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని మంత్రిని వారు కోరగా స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తాను గతంలో ఏ విధంగానైతే నియోజకవర్గం లో ఉన్న అన్ని మండలాలతో పాటు నడిగూడెం మండలాన్ని అభివృద్ధి చేశామో అంతకుమించి ఎక్కువ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామని వారికి అండగా ఉంటామని తెలిపారు.

# టియుడబ్ల్యూజే యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం విజయవంతం చేయాలి

**–టియుడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్షులు కోలా నాగేశ్వరరావు**



హుజూర్ నగర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సూర్యాపేట జిల్లా జనరల్ బాడీ సమావేశంలో విజయవంతం చేయాలని టియు డబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోలా నాగేశ్వరరావు కోరారు.  ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో జిల్లా జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కె విరాహత్ అలీ, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు కొంజేటి సత్యనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు, చలసాని శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయమన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ఇందిరమ్మ పథకంలోని 6 గ్యారంటీలను జర్నలిస్టులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రతినిధులు ఎన్ నరేందర్, దేనము కొండ శేషం రాజు, దేవరం రామిరెడ్డి, బసవోజు శ్రీనివాస చారి, పిల్లలమర్రి శ్రీనివాసు, కీత రామనాథం, జానీ నాగుల్ మీరా, ఇందిరాల రామకృష్ణ, ఆర్ పి గౌడు, దేవరం వెంకటరెడ్డి, కోమరాజు అంజయ్య, ఇ. రామకృష్ణ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం ముగ్గురికి తీవ్రగాయాలు



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని సింగరెడ్డిపాలెం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే  అనంతారం గ్రామం నుండి సూర్యాపేటకు బైక్ మీద వెళ్తున్న వ్యక్తికి సూర్యాపేట నుండి పరెడ్డిగూడెం బైకు మీద వెళ్తున్న వ్యక్తి సింగరెడ్డిపాలెం గ్రామ శివారులో రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ స్వల్ప గాయాలు  కాగా ఒకరికి తీవ్రగాయలు అయిందని వారిని ఆసుపత్రికి తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

మునగాల ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):  మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా వృద్ధాశ్రమ లో చిలుకూరు మండలం బేతవోలు గ్రామస్తులు  అక్కినపల్లి వీరచారి కుమారుడు సాయి కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం రోజు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం, సీట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంగి శెట్టి సుధాకర్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు జయమ్మ, తడకమళ్ళ శ్రీనివాస్. రేకం నరేష్. రాందేని నరసింహారావు' దొంగరి నరసింహారావు, మరియు  కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎంపికైన జిల్లేపల్లి శోభన్‌కు ఘన సన్మానం

మునగాల ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి): మునగాల మండలం తాడువాయి గ్రామంలో ప్రతి యొక్క యువతీ యువకులు క్రమశిక్షణతో చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జిల్లేపల్లి శోభన్ బాబు అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఇటివల వెలువడిన గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫలితాలలో రాష్ట్రంలో రెండో ర్యాంక్ సాధించిన  జిల్లేపల్లి శోభన్ బాబు గ్రామ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు యువకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమపంగు గోపి,జిల్లేపల్లి శ్రీనివాస్,జిల్లేపల్లి సుమన్,రవి,మచ్చ పాండు, సైదిబాబు, వెంకటేశ్వర్లు, గురుస్వామి, మచ్చ వెంకటేష్, పలువురు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షల ఒత్తిడి పోగొట్టేందుకు

# టాలెంట్ టెస్టు ఉపయోగపడుతుంది

**ఎస్సై ఇరుగు రవికుమార్**

దామరచర్ల, ఫిబ్రవరి 18, ( ప్రజా జ్యోతి ): పదవ తరగతి విద్యార్థులలో పరీక్షల భయం పోగొట్టేందుకు టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ పరీక్షను దామరచర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎసై ప్రశ్న పత్రాలు విడుదల చేసి మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో






జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ప్రతిభా పరీక్షలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థా లకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఉన్నత శిఖరాలు చేరు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామ రచర్ల మండల కార్యదర్శి వీరన్న,శ్రీను నాయక్,వినోద్ నాయక్, పాప నాయక్, దయానంద్, బాలు, చంద్ర శేఖర్, జాన్,సత్యనారాయణ, సందీప్, చిరు, పవన్, నరసింహ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్లు పనులు శంకుస్థాపన

మోతె ఫిబ్రవరి 18( ప్రజాజ్యోతి ): కోదాడ మోతె ఆదివారం మండల కేంద్రం లోని అంతర్గత సి సీ రోడ్లు పనులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ప్రారంభం చేసి మాట్లాడారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా సుమారు ముప్పై లక్షల రూపాయలు రాష్ట్ర భారి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యులు పద్మావతి రెడ్డి ల సహకారం తో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు నెలల వ్యవధిలోనే ప్రతి గ్రామానికి నిధులు మంజూరు చేయడం తో కార్యకర్తలు అభిమానులు కష్ట పడి రాబోయే ఎన్నికల్లో మరింత పట్టు దల తో యం పి ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అద్యక్షులు వెలుగు వీరయ్య గ్రామ మాజీ సర్పంచ్ గురి జాల వెంకయ్య మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సామ పెద వెంకట్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క ఉపేందర్ రెడ్డి పాల సొసైటీ చైర్మన్ బొడ్డు నర్సయ్య కారింగుల కనకయ్య మెట్టు నారాయణ రెడ్డి డి యల్లయ్య బొక్క యల్లా రెడ్డి హన్మ రెడ్డి పుల్లయ్య నిమ్మన గోటి శ్రీకాంత్ ఇండ్ల పర్ష రాములు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలకు బొడ్రాయి విగ్రహాలు మూల స్థంభాలు

**ఎమ్మెల్యే మందుల సామెల్**

తుంగతుర్తి ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): గ్రామాలకు బొడ్రాయి విగ్రహాలు మూలస్థంభాలుగా పిలుస్తారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో మూడవ సంవత్సరం ముత్యాలమ్మ తల్లి,బొడ్రాయి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో వేదపండితుల మంత్రోచ్ఛారణలతో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కోలాటాలు అమ్మవారి బోనాలతో ఘనంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలుకగా బోనం ఎత్తుకొని బొడ్రాయి వద్దకు మహిళలతో కలిసి నడిచారు. అంతకుముందుకు బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బొడ్రాయి పండుగ మన వెనుకటి సంప్రదాయమని ఇలాంటి సంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం వస్తుందని రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బత్తుల నాగమల్లు, చిల్పకుంట్ల గ్రామ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పంతం వెంకన్న, బత్తుల రమేష్, తదితరులు ఉన్నారు.

## కౌండిన్య గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ

కోదాడ టౌన్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి: కౌండిన్య గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోదాడ మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన బూర సత్యనారాయణ గౌడ్ ను నియమించినట్లు ఆ సంఘ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కే



ఎల్ ఎన్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు కోదాడలోని ఆయన నివాసంలో ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం కౌండిన్య గౌడ సంఘాన్ని స్థాపించామని, సంఘ పరిధిలో పేద గీత కార్మికులకు అనేక సేవలందించమని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర సత్యనారాయణ మాట్లాడుతూ పదవితో తన బాధ్యత మరింత పెరిగిందని, కేలన్ ప్రసాద్ ఆదేశాలతో గీత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎర్రవరం గౌడ సంఘం అధ్యక్షులు పెండెం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగేశ్వరరావు గౌడ్, ఎర్రవరం మాజీ సర్పంచ్ బూర శ్రీనివాసరావు, బూర లక్ష్మినారాయణ, రావుల వెంకటేశ్వర్లు, బంటు సత్యనారాయణ, బూర సైదులు బూర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మోతె ఎస్సైని కలిసిన సిపిఎం నాయకులు




మోతె ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టినబి. యాద వేందర్ రెడ్డి ని శనివారం సిపిఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ....మండలంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలన్నారు. రాజకీయా జోక్యం లేకుండా ప్రజలందరికి న్యాయంజరిగేలా చూడాలని కోరారు. ఎస్సైని కలిసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు, సోమ గాని మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘంమండల నాయకురాలు జంపాల స్వరాజ్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు పాల్గొన్నారు.

# మిల్లర్ నీల అరెస్ట్

**మంత్రి ఉత్తమ్ పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ లు పెట్టిన కిట్స్ కళాశాల చైర్మన్ మిల్లర్ నీలా అరెస్ట్**

**మంత్రి ఉత్తమ్ పై తప్పుడు పోస్ట్ చేసిన వ్యక్తి అరెస్ట్**

కోదాడ టౌన్ ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు పెట్టిన వ్యక్తిని శనివారం రాత్రి అరెస్ట్ చేసినట్లు కోదాడ పట్టణ సిఐ టి. రాము తెలిపారు . కోదాడకు చెందిన రైస్ మిల్లర్ నీలా సత్యనారాయణ అనే వ్యక్తి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపీ గా ఉన్న సమయంలో ఒక లేఖ వ్రాసినట్లు , ఆ లేఖలో నీలా సత్యనారాయణ మిల్లుకు సీఎంఆర్ ధాన్యం కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు ఎంపీ ఉత్తమ్ రికమండ్ చేసినట్లు సారాంశంతో కూడిన లేఖను ఈ నెల 3 వ తేదీన సదరు మిల్లర్ ఒక వాట్సాప్ గ్రూపులో పెట్టాడు . తాను అలాంటి లేఖ ఏది ఇవ్వలేదని మంత్రి స్పష్టం చెయ్యడంతో పాటు , ఈ పోస్టు మంత్రి ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉందని కోదాడకు చెందిన గింజల రమణా రెడ్డి దీనిపై కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు .

దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నీలా సత్యనారాయణను శనివారం రాత్రి అరెస్ట్ చేసి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా , న్యాయమూర్తి వ్యక్తిగత పూచికత్తుపై బెయిల్ మంజూరు చేసినట్లు సిఐ రాము తెలిపారు .




## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): మిర్యాల గూడ పట్టణంలోని స్థానిక నవజ్యోతి పాఠశాలలో ఆదివారం మిర్యాలగూడ జనవిజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఫిట్స్, పక్షవాతం, బిపి షుగర్ వ్యాధులకు ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం, శివన్నారాయణ,కోమలి లచే ఆధ్వర్యంలో సుమారు 280 మంది రోగులు వైద్య పరీక్షలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ రాజు, డాక్టర్ చక్రవర్తి లు పేదలకు ఉచితంగా మందులు అందజేశారు. జూన్ 16వ తారీఖున తదుపరి శిబిరం నిర్వహించబడునని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు రమణారెడ్డి,అమరయ్య తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ శిబిరంలో వాలంటీర్లుగా బివి రంగారెడ్డి,అక్కయ్య బాబు, నక్క శ్రీనివాస్, శోభ, వేదశ్రీ ,వెంకటేశ్వర్లు, కృష్ణా రావు, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా ద్వాదశ 'జ్యోతిర్లింగాల మహా పడిపూజ'



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): మండలంలోని వంకమామిడి గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ సుర్విశివ స్వామి ఇంట్లో సుర్వి సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా శాస్త్రోక్తంగా పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి వంకమామిడి మాజీ సర్పంచ్ శంకరయ్య గురు స్వాములు నర్సిరెడ్డి అంజయ్య ధనుంజయ నరసింహ అశోక్ శివ స్వాములు బాలు దుర్గ శివ ధనుంజయ ధనుంజయ లింగస్వామి హేమంత్ కృష్ణ భాస్కర్ శ్రవణ్కుంకర్ సతీష్ రాజు సాయి నరసింహ శ్రీకాంత్ మహేష్ శీను గ్రామస్తులు మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అడ్డగూడూర్ మోత్కూర్ మండలాల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేసిన

**ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాంగ్రెస్ జెండా నీడలే**

**మోత్కూరు మార్కెట్ ఛైర్మన్ గా అవకాశం ఇవ్వాలి**



అడ్డగూడూర్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డ గూడూరు మండలం వెల్దేవి గ్రామం లోరాచకొండ రమేశ్ గౌడ్ అనే నేను ఉమ్మడి మోత్కూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ సుపరిచితమే30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన సైనికుడిగా కొనసాగుతున్నాను ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా బలమైన ప్రత్యర్థులు ఎన్ని రకాలుగా ఇబ్బందులకి గురి చేసినా ఎన్నడూ కాంగ్రెస్ జెండా వీడలేదు ఏ ఎన్నికలు వచ్చినా మోత్కూరు అడ్డగూడూరు మండలాల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేశా ఈ క్రమంలో ఆస్తులు అమ్ముకుని మరీ పార్టీని నిలబెట్టేందుకు శ్రమించా సమష్టి నాయకత్వంతో పార్టీ అభివృద్ధికి పాటుపడ్డా అందరి కష్టానికి ఫలితంగా నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మోత్కూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీసీ బీ కి కేటాయించడం జరిగింది. కావున, కాంగ్రెస్ పార్టీ కోసం నేను పడిన శ్రమను, పాటించిన నిబద్ధతతను గుర్తించి మోత్కూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా అవకాశం ఇవ్వగలరని నాయకత్వాన్ని కోరుతున్నాము.



## పున ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి

**గడప, గడపకు హనుమాన్ చాలీసా**

కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 18 ,ప్రజా జ్యోతి: కోదాడ పట్టణంలో నిర్మిస్తున్న కోదండ రామాలయా పున ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కాంక్షిస్తూ నాగు బండి. నళిని ఆధ్వర్యంలో గడపగడపకు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని కనుల పండువగ నిర్వహించారు. ఆదివారం నయా నగర్ లో సీతారామచంద్రస్వామి చిత్రపటాలను రథం పై ఊరేగిస్తూ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలు, కోలాటాలు భోజనాలతో ఊరేగింపు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. నయనగర్ లో దేవరపల్లి. మల్లేశ్వరి, నాగిరెడ్డి సహకారంతో 108 గడపలకు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో చందర్ రావు,ఈదుల. కృష్ణయ్య, అన్నపూర్ణ,సౌమ్య, సుభద్ర,లక్ష్మీ,సంధ్యా,అనంతమ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.......

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక నవజ్యోతి పాఠశాలలో ఆదివారం మిర్యాలగూడ జనవిజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఫిట్స్, పక్షవాతం, బిపి షుగర్ వ్యాధులకు ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం, శివన్నారాయణ,కోమలి లచే ఆధ్వర్యంలో సుమారు 280 మంది రోగులు




వైద్య పరీక్షలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ రాజు, డాక్టర్ చక్రవర్తి లు పేదలకు ఉచితంగా మందులు అందజేశారు. జూన్ 16వ తారీఖున తదుపరి శిబిరం నిర్వహించబడునని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు రమణారెడ్డి,అమరయ్య తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ శిబిరంలో వాలంటీర్లుగా బివి రంగారెడ్డి,అక్కయ్య బాబు, నక్క శ్రీనివాస్, శోభ, వేదశ్రీ ,వెంకటేశ్వర్లు, కృష్ణా రావు, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయు జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలి

**జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి రావాలి**

కోదాడ టౌన్, ఫిబ్రవరి 18 , ప్రజాజ్యోతి : ఫిబ్రవరి 20న తుంగతుర్తి లోని సిరి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరిగే సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా సర్వసభ్య సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు తరలిరావాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గింజల అప్పిరెడ్డి,శంకరమంచి రవీందర్ శర్మ, జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాదే రాము,కోదాటి విక్రమరావు లు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల హక్కుల కోసం టి యు డబ్ల్యూజే ఐజేయు అహర్నిశలు కృషి చేస్తుందని వారు వివరించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన విరహత్ అలీ,ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, సూర్యాపేట జిల్లాలోని శాసనసభ్యులు, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరూ జర్నలిస్టులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రాచకొండ గుట్టల్లో ఎత్తైన ఐదు దొనల తండా...

**స్వాతంత్రం వచ్చి 71 ఏళ్ల తర్వాత వచ్చిన బస్సు**

**గుంతల మయమైన రోడ్డుతో ఆగిన బస్సు...**

**ఐదుదోనల తండా గిరిజనుల అవస్థలు...**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి) : రాచకొండ గుట్టల్లోనే అత్యంత ఎత్తైన ప్రదేశం ఐదుదోనాల తండా. నిత్యం అవసరాల కోసం కాలినడకన పదుల కిలోమీటర్ల దూరం వెళుతుంటారు. హైదరాబాదుకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోలేదు. ప్రభుత్వాలపై ఎన్నో ఆశలతో ఎదురుచూసిన ఆ తండాకు స్వాతంత్రం వచ్చిన 71 ఏళ్ల తర్వాత గాని ఆ గ్రామానికి బస్సు సౌకర్యం కలిగింది. కానీ ఆరు నెలల్లోనే వారి ఆశలు అడియాశలు అయ్యాయి. వర్షానికి ఆ రోడ్డంతా మట్టి కొట్టుకపోయి గుంతలుగా మారిపోయింది. ఎన్నో ఏళ్ల తర్వాత తండాకు వచ్చిన బస్సు సౌకర్యం మళ్లీ ఆగిపోయింది. దీనితో రాచకొండ లోని ఐదుదొనల తండా గిరిజనులు రోడ్డు సౌకర్యం కోసం మళ్లీ ఎదురుచూస్తున్నారు. అరకొర సౌకర్యాలతో ఉన్న మట్టి రోడ్డుపై కొందరికి ద్విచక్ర వాహనాలు ఉన్న ఎక్కువమంది మళ్లీ కాలినడకనే నమ్ముకుంటున్నారు.

**రాచకొండను దత్తత తీసుకున్న నాటి కమిషనర్ భగవత్**



రాచకొండ కమిషనరెట్ ఏర్పడిన తర్వాత కమిషనర్ గా వచ్చిన మహేష్ ఎం భగవత్ రాచకొండను దత్తత తీసుకున్నారు. అప్పటినుంచి రాచకొండ తండాలలో రోడ్లు



పాఠశాలలో ఇతర మౌలిక సదుపాయాలు స్వచ్ఛత సంస్థల ద్వారా కల్పించారు. నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ తరగతులు ఇప్పించి ఉద్యోగాల కల్పనకు దోహదపడ్డారు. అందులో భాగంగానే ఐదు దోనల తండాకు రోడ్డు సౌకర్యము కల్పించారు. తండాను సందర్శించిన మహేష్ భగవత్ ను గిరిజనులు బస్సు సౌకర్యం కావాలని కోరారు. అప్పటికి కడీల భావి తండా వరకు ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రోజుకు రెండు ట్రిప్పులు నడుస్తున్నది. స్వచ్ఛంద సంస్థల సహాయంతో కడీల బావి తండా నుంచి 6 కిలోమీటర్ల దూరం ఉన్న ఐదు దోనల తండా వరకు మహేష్ భగవత్ రోడ్డు సౌకర్యం కల్పించారు. ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ సంప్రదించి బస్సును ఐదు దోనల తండా వరకు పొడిగించాలని కోరారు.

2018 సంవత్సరంలో రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్ అప్పటి ఉమ్మడి జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఐదు దొనల తండాలో గిరిజనులతో సమావేశం నిర్వహించారు.



**ఆ తండాలో 225 మంది గిరిజనులు**

ఐదు దోనల తండాలో 225 మంది గిరిజనులు నివాసం ఉంటున్నారు. వారు ప్రతినిత్యం వారి అవసరాల కోసం హైదరాబాద్, ఇబ్రహీంపట్నం ,సంస్థాన్ నారాయణపురం ,చౌటుప్పల్ వంటి పట్టణాలకు వెళుతుంటారు. తమ వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి , తమకు కావలసిన వస్తువులు తెచ్చుకోవడానికిదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కడీల బావి తండా వరకు వస్తున్న బస్సులు ఐదు దోనల తండా వరకు పెంచాల్సిన అవసరం ఉన్నది. దానికోసం శాశ్వత రోడ్డును వేయాలని, ఆర్టీసీ బస్సులు తండా వరకు నడిపించాలని లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు దేవానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# రేపటి నుండి యాదాద్రి మేడారం చల్లూరు జాతర ప్రారంభం

**వంచ వీరా రెడ్డి**



రాజాపేట, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని యాదాద్రి మేడారం అడవి తల్లుల సమ్మక్క సారలమ్మ జాతర రేపటినుండి సాంప్రదాయ బద్ధంగా ఘనంగా ప్రారంభం కానుందని చెల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ వంచ వీరా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు అని తెలిపారు.ఎత్తైన ప్రదేశంలో ఆహ్లాద వాతావరణం లో ప్రకృతి రమణీయ కమైన అందాల మధ్య ఈ వన దేవతలు కొలువు తీరాయి న్నారు .సమీప 11 గ్రామాల ప్రజలు జాతర ఏర్పాట్లలో తమ వంతు భాగస్వామ్యం వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి పరిసర గ్రామాల్లో ఇంటింటికి పోస్టర్లను అతికించి ప్రత్యేక వాహనాల ద్వారా మైకు ద్వారా ప్రచారం నిర్వహించారని తెలిపారు. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మకు బోనాలు, 21వ తేదీన సారలమ్మ గద్దె పైకి రావడం, 22వ తేదీన సమ్మక్క గద్దపై ప్రవేశించడం, 23వ తేదీ మొక్కులు, 24వ తేదీ వనప్రవేశంతో జాతర ముగుస్తుందని ఆయన చెప్పారు. పొట్టిమర్రి , ఇబ్రహీంపురం చౌరస్తా ల నుండి భక్తులకు ఉచిత ఆటో వాహన సదుపాయాలను కల్పించినట్లు, ఉచిత మంచినీటి సరఫరా, ఉచిత విద్యుత్తు, వైద్యం ఏర్పాటు చేయనున్నట్లు చివరి రోజు ఉచిత ప్రసాద పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులకు కూడా ఉచితంగా స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. మొదటిసారిగా ప్రారంభమవుతున్న ఈ జాతరకు భక్తుల అధిక సంఖ్యలో హాజరుకావాలని వనదేవతల ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఇప్పటికే పలువురు భక్తులు జాతర ప్రాంగణం కు వచ్చి దర్శనాలు చేసుకుంటున్నారని తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

# కాంగ్రెస్‌లో చల్లమల్ల చేరిక చెల్లదు

**యాదాద్రి భువనగిరి డిసిసి అధ్యక్షుడు సంజీవరెడ్డి...**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి) : బిజెపి నుంచి చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక చెల్లదని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చలమల కృష్ణారెడ్డి జిల్లాకు చెందిన మంత్రులను, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ, డిసిసి అధ్యక్షులను, స్థానిక నాయకులను సంప్రదించకుండా గాంధీభవన్‌లో పలువురు ఇతర నాయకులతో పాటు చేరడం చెల్లదన్నారు. గత ఎన్నికల్లో బిజెపి పార్టీలో చేరి కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నీ ఓడించడానికి ప్రయత్నం చేశాడు అన్నారు. తన వ్యాపారాల కోసం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ లో చేరినట్లు ప్రచారం చేసుకోవడం సరి అయింది కాదని సంజీవరెడ్డి తెలిపారు.

# భువనగిరి, సూర్యాపేట జిల్లాలో గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు విద్యార్థుల మృతి చాలా బాధాకరం

**కొమ్ము యాదయ్య మహారాజ్**

నార్కట్ పల్లి ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి) ఉమ్మడి నల్గొండ జిల్లాలో భువనగిరి లోని గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇటీవల ఇద్దరు, సూర్యాపేట మండలం ఇమామ్ పేటలోని గురుకుల విద్యాలయాల్లో ప్రస్తుతం ఇద్దరు చొప్పున వరుసగా ఆత్మహత్య చేసుకోవడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుందని, బాలికలు చదివే వసతి గృహంలో, పాఠశాలల్లో, సరైన రక్షణాత్మక చర్యలు చేపట్టకపోవడం వల్ల అసాంఘిక శక్తులు ఆయా వసతి గృహాల్లోకి అక్రమంగా దూరడం, విద్యార్థులను వేధించడం, వీటన్నింటినీ కారణం చేత అయోమయ పరిస్థితుల్లో చదువులను సాగించలేని పరిస్థితుల్లో విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, ఆత్మహత్యల బాధితులపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య మహారాజ్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

**ఎఎల్ఓ మంజుల**

మిర్యాలగూడ,ఫిబ్రవరి 18,( ప్రజా జ్యోతి ): కార్మికులు ప్రభుత్వం నిర్వహించే వైద్య శిబిరాలలో తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మిర్యాలగూడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మంజుల అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సి ఎస్సి హెల్త్ కేర్ అండ్ వెల్నెస్ సర్వీసెస్



ఆధ్వర్యంలో కార్మికుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వివిధ నిర్మాణ రంగాల్లో పని చేస్తున్న కార్మికులు సురక్షితంగా పనులు చేయాలంటే పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఆరోగ్యాన్ని ముందస్తుగా పరీక్షల ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అనారోగ్యాన్ని ముందుగానే తెలుసుకుని సరైన చికిత్స తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె అన్నారు. ఈఎస్ఐ కార్డు ఉన్న కార్మికులందరూ ఉచిత పరీక్షలు,మందులు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోగ్రాం కో ఆర్డినేటర్ రమేష్,డాక్టర్ రాకేష్, సిసి మల్లేష్,టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# అర్చకులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలి

**రాజేశ్వర్ శర్మ**

రాజపేట, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) : ధూప దీప నైవేద్య అర్చకులకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ కోరారు. ఆదివారం రాజాపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధూప, దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఛలో సెక్రటేరియట్



కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రులను కలిసి వినతి పత్రం అందజేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన చెప్పారు. 14 సంవత్సరాల నుండి సామాన్యమైన గౌరవవేతనంతో అర్చకులు పూజలు నిర్వహిస్తున్నారని అందించే గౌరవ వేతనంలో 4వేల రూపాయలు ధూప దీప నైవేద్యం ల కోసం, మిగిలిన 6000 రూపాయలు అర్చకుల గౌరవ వేతనం కోసం అందిస్తున్నట్లు వివరించారు. దీంతో అర్చకుల కుటుంబం జీవనం సాగించడం కష్టతరంగా ఉందన్నారు. అర్చకుల కనీస వేతనం చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్తగా నియామకమైన ధూప దీప నైవేద్య అర్చకులకు ఏడు నెలల బకాయి గౌరవ వేతనం చెల్లించాలని, రెండు ప్రధాన ఎజెండాలతో వినతిపత్రం అందజేయనున్నట్లు, జిల్లాలోని అందరు అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల
# గోడపత్రిక ఆవిష్కరణ



హాలియా,ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి) : మండల మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ఈ నెల 19 నుండి 28 వరకు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలిపారు. భక్తులు నలుమూలల నుంచి తరలివచ్చి కళ్యాణ మహోత్సవం కనులార తిలకించ తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హారూజ్ అంజద్, అనుముల మండల వైస్ ఎంపీపీ మాలె అరుణ సత్యనారాయణ రెడ్డి, దేవస్థానం ఈవో నాగిరెడ్డి,చైర్మన్ మట్టపల్లి వెంకన్న,మాజీ సర్పంచ్ బరపటి సరిత శ్రీను,అనుముల యాదయ్య ముత్తయ్య, ఏడుకొండలు,కుంచెం యాదయ్య, హనుమంతు, వినయ్, నగేష్ నాగరాజు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు,

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నాగారం ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని ఈటురూ గ్రామ శివారులోని బిక్కేరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కాటిన చెర్యలు తప్పవని అన్నారు.

# రఘునాథపురంలో మృతుని కుటుంబానికి "పల్లె" బ్రదర్స్ ఐవేల రూపాయల ఆర్థిక సాయం

రాజాపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఇటీవల మరణించిన వడ్లకొండ లచ్చయ్య కుటుంబానికి



ఆదివారం 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి మాజీ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్ సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అకాలంగా మరణించిన కుటుంబ సభ్యులకు అండగా ఆర్థికంగా తనవంతు సహాయం చేస్థానని మనోదైర్యం అందించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంకెన బలరాం. కటకం బాబు. బొద్దుల సిద్దులు. డొంకెన మహేందర్. మంతపురి కృష్ణ. రాపోలు నాగరాజ్.అరికాళ్ళ ఉమేష్. పుల్లంగారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.. "పల్లె" బ్రదర్స్ చేస్తున్న సాయం పట్ల గ్రామస్తులు అభినందించండి.

## నేటి నుంచి ప్రారంభం కానున్న ఆల్ ఇండియా
# మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు

**అరవింద మాత ఉత్సవ కమిటీ చైర్మన్ సుందరి నాగేశ్వర్ రావు**

గరిడేపల్లి ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి): ఆల్ ఇండియా మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు నేటి నుంచి ప్రారంభం కానునట్లు గడ్డిపల్లి మాజీ సర్పంచ్,అరవింద మాత ఉత్సవ కమిటీ చైర్మన్ సుందరి నాగేశ్వర్ రావు అన్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో జరగబోయే అరవింద మాత ఉత్సవాలలో భాగంగా జరగబోయే ఆల్ ఇండియా మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలకు సంబందించిన ఏర్పాట్లను నల్గొండ జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షుడు



రామినేని భూలోకర్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పోటీలలో దేశ వ్యాప్తంగా 13జట్లు పాల్గొంటున్నాయని, హర్యాణ, గురుకుల,హర్యాణ పాణిపట్, మహరాష్ట్ర, కర్నాటక,ఆంద్రప్రదేశ్, సౌత్ సెంట్రల్ రైల్వేస్,వెస్ట్ బెంగాల్, తెలంగాణ,తమిళనాడు,డిల్లీ,ఆర్ ఎస్ స్పోర్ట్ హర్యాణ,గుజరాత్ తదితర జట్లు పాల్గొంటాయని అన్నారు. కబడ్డీ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు, ప్రేక్షకులకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని,ఈ కబడ్డీ పోటీలు నేటి నుంచి డిసెంబర్ 22వరకు ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనేజర్స్ కర్నం బద్రయ్య,బచ్చు ఉపేందర్, సంధ్య, బక్కయ్య, బచ్చు రమేష్,రామినేని దిలీప్,కర్నం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చలమల్ల కృష్ణారెడ్డి చేరిక చెల్లదు

**నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్**

నాంపల్లి,ఫిబ్రవరి,18(ప్రజా జ్యోతి):బీజేపీ పార్టీలో కొనసాగుతున్న చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏ ఒక్క నాయకుడికి సమాచారం ఇవ్వకుండా గాంధీభవన్లో పార్టీ కండువా కప్పించుకొని తను కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పుకుంటున్నాడు. ఆయన చేరికను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శంకర్ నాయక్ పూర్తిగా ఖండిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చలమల్ల చెప్పుకుంటున్న మాటలను ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకులు పరిగణలోకి తీసుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే సమయంలో తన స్వలాభం కోసం పార్టీని వీడి బీజేపీ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాకుండా అడ్డుకున్నందుకు కోట్ల రూపాయలు ఖర్చుచేసిన ఆయన తిరిగి ఏ మొహం పెట్టుకొని తాను కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటున్నాడని ప్రశ్నించారు. అంతేకాకుండా ఎన్నికల ప్రచారంలో భాగంగా అనునిత్యం పేద ప్రజల సంక్షేమ కోసం కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషిచేసిన ప్రస్తుత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లా నేతలైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని దుర్భాషలాడిన మూరు□డు చలమల కృష్ణారెడ్డి అన్నారు. అసభ్యకరమైన మాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేసిన ద్రోహి చలమల కృష్ణారెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తి నేడు కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటున్నాడని ఆరోపించారు. తన స్వార్ధం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పుకుంటున్న చలమలను వాళ్లలో ఎక్కడ సంచరించిన కార్యకర్తలు అతని నిలదీయాలన్నారు .ఎవరైనా పార్టీలో చేరితే స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రితో పాటు ఇతర ఉన్నత నాయకులకు సమాచారం ఇచ్చి పార్టీలో చేరుతారు. కానీ చలమల అలా కాకుండా దొంగ చాటున హైదరాబాద్ కు చెందిన కొందరు నాయకులు గాంధీభవన్లో చేరుతుంటే క్యూ లైన్ లో నిలబడి కండువా కప్పించుకున్నాడు. కావున ఆయన చేరిక కాంగ్రెస్ పార్టీలో చల్లనేరదని అన్నారు. ఈ విషయాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గమనించాలని కోరారు. అలాగే నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్లో చేరికను నాయకులు, కార్యకర్తలు, నమ్మొద్దని తెలిపారు.




# కురుమ సంఘం అధ్యక్షుల ఎన్నిక

రాజాపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలంలోని నరసాపురం, కాల్వపల్లి, రఘునాథపురం గ్రామాలలో శనివారం కురుమ సంఘం అధ్యక్షులను, కార్యవర్గాలను మండల అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రఘునాథపురం కురుమ సంఘం అధ్యక్షులుగా బీజనా నరేందర్ ఉపాధ్యక్షులుగా రాసూరు వెంకటేష్, కాల్వపల్లి అధ్యక్షులుగా కాకర్ల శ్రీకాంత్ ఉపాధ్యక్షుడిగా సిద్దాల రాము నర్సాపురం అధ్యక్షులుగా ఎమ్మ శ్రీనివాస్ ఉపాధ్యక్షుడిగా ఎమ్మ ఇస్తారి లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి , కోశాధికారి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అడహాక్ కమిటీ కన్వీనర్ వస్పరి సుధాకర్, కో కన్వీనర్ గౌర బక్కయ్య, సలహాదారు బాలమల్లయ్య, రేగు సిద్దులు, ఉప్పాల నరసయ్య, మాయ కోటి రాజు, బాల్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రఘునాథపురం, నరసాపురం ,కాల్వపల్లి కుల పెద్దలకు గ్రామస్తులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

మునుగోడు ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి): మునుగోడు మండల కేంద్రం స్థానిక కమ్మగూడెం మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో వార్షికోత్సవం ఉత్సవాలు శనివారం రోజు రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ కత్తుల శంకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం విద్యార్థులచే నిర్వహించ బడిన సాంస్కృతిక,అమ్మాయిల టైక్వాండో ఫీట్స్, కార్యక్రమాలను తిలకించి, తరగతుల వారీగా మొదటి, ద్వితీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానం అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యను అలవర్చుకుంటే అసాధ్యం కానిది సైతం సుసాధ్యం చేసుకోవచ్చని విద్యార్థినిలకు సూచన చేశారు,చదువనేది ఎవరి సొత్తు కాదు చదువుకుంటే భవిష్యత్తులో అత్యున్నతమైన స్థానానికి చేరుకోవచ్చని ఉదాహరణగా నల్లగొండ




జిల్లాలో కలెక్టర్గా మరియు ఎస్పీగా బాధ్యతలు వహిస్తున్న ఇద్దరూకూడా మహిళలేనని,కష్టపడి చదివితే ఏస్థానానికైనా చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన



అధ్యాపకురాలు నర్మద, స్థానిక చర్చి ఫాదర్ ధనరాజ్, పాఠశాల టైక్వాండో మాస్టర్ ప్రణీత్, అధ్యాపక బృందం విద్యార్థినిలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అయోధ్య రామ్ యాత్రకు బయలుదేరిన రాజపేట మండల వాసులు

రాజాపేట, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) : అయోధ్య రామ్ యాత్రకు ఆదివారం రాజపేట మండలం నుండి పలువురు భక్తులు బయలుదేరారు. ప్రత్యేక అనుమతితో 18 మంది భక్తులకు అవకాశం దక్కడంతో తమ అదృష్టం గా భావించి సంతోషంతో రాజపేట నుండి బయలుదేరగా బిజెపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, నాయకులు రామభక్తుల వెంట ఉండి ప్రత్యేక వాహనంలో వారిని అయోధ్యకు సాగనంపారు.

బాల రాముని దర్శనం చేసుకునేందుకు వెళుతున్నందుకు తమకెంతో ఆనందంగా ఉందని తక్కువ కాలంలోనే తమకు రామ్ లల్లా దర్శనం కావడం జన్మ ధన్యమని చెప్పారు. రాజపేట మండల కేంద్రంలో కాషాయ జెండాలు ధరించి ప్రత్యేక ప్రదర్శన ప్రధాన వీధులలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కాయతి బాల్ రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ దామోదర్ ఇతర రామ భక్తులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్ఐ ముత్తయ్య**



హుజూర్ నగర్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటుచేసుకుంది ఆదివారం ఎస్ ఐ జీ.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం గోవిందా పురం కు చెందిన కామళ్ళ గోపి వయసు.32 సం.రాలు గత కొన్ని రోజులు నుండి వ్యక్తిగత విషయాలను మనసులో పెట్టుకొని తనలో తనే భదపడుతు శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరులేని సమయంలో పురుగుల మందు తాగి పడిపోగా, గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పటల్ కు తీసుకెళ్ళి చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడని మృతుని తండ్రి కామళ్ళ సుందర్ రావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఉరి వేసుకుని మృతి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): తాగుడుకి బానిసై, ఒంటరి జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి ఉరి వేసుకొని మరణించిన సంఘటన భూదాన్ పోచంపల్లి మండలంలోని ధోతిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ కె. భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని కాట్ని జిల్లా ఇంద్రజిథ్ దపి గ్రామానికి చెందిన ఓం ప్రకాష్ ( 39 ) అనే వ్యక్తి బ్రతుకు దేరవు కోసం 18 సంల క్రితం భూదాన్ పోచంపల్లి మండలంలోని ధోతి గూడెం గ్రామనికి వచ్చి కిరాయికి ఉంటూ కులీ పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. అతను తాగుడుకి బానిసై ఒంటరి జీవితం పై విరక్తి చెంది ఆదివారం తాను ఉండే కిరాయి రూమ్ లో ఇనుప పైప్ కి త్రాడుతో ఉరి వేసుకొని మృతిచెందారు. మృత దేహాన్నిశవ-పరీక్ష నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని అని తెలిపారు.

